TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telangananamuchatlu.in






వరంగల్ సంపుటి : 2 సంచిక : 18 మంగళవారం 24 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

## భారత్‌కు చెందిన పురాతన వస్తువుల

# అప్పగింత

- ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం
- క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదని మోడీ స్పష్టీకరణ




న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 23) : 4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ – వరకు అంటే 4వేళ

2లో

## టీటీడీ ఆస్తులను

# దోచేందుకు

## వైసీపీ నేతలు ప్రయత్నించారు




అమరావతి (సెప్టెంబర్ 23) : తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు. ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు. భక్తులు ఇచ్చిన ఆస్తులను విక్రయించాలని గత టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ప్రయత్నించిందని మండిపడ్డారు. టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు

2లో



## కులగణన పేరు చెబితేనే

# ప్రధానికి భయం

- భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 23) : కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. బహుజనులు

2లో

## దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ

# బాధ్యతలు స్వీకారం

- కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సిఎం
- సిఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు



న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 23) : దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్ (++K) ఎక్స్ (ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు భరతుడు పాలించాల్సి

2లో

# గుజరాత్‌లో దారుణ ఘటన

- బాలికపై అత్యాచారానికి ప్రిన్సిపల్ యత్నం
- ప్రతిఘటించడంతో గొంతునులిమి హత్య

గాంధీనగర్, (సెప్టెంబర్ 23) : గుజరాత్‌లో మరో దారుణం వెలుగు చూసింది.స్కూల్ ప్రిన్సిపల్ చేతిలో బాలిక హత్యకు గురైంది. కారులో విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచార చేయడానికి ప్రయత్నించడం తో బాలిక ప్రతిఘటించింది. ఈ క్రమంలో బాలిక గొంతు నులిమి చంపేసి అనంతరం మృతదేహాన్ని స్కూల్ వెనుక పడేసిన సంఘటన గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లా సింగ్వాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. గోవింద్ నాథ్ అనే పంతులు ఓ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. 10.20 నిమిషాలకు గోవింద్ తన కారులో స్కూల్‌కు వెళ్తుండగా బాలికను(6) తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌ను తల్లి బతిమాలింది. దీంతో ఆరేళ్ల బాలికను కారులో ఎక్కించుకున్నాడు. మార్గం మధ్యలో బాలికపై ప్రిన్సిపాల్ అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యార్థిని ప్రతిఘటించింది. ఈ విషయం బయటకు తెలిస్తే తన పరువు పోతుందని వెంటనే బాలిక గొంతునులిమి చంపేశాడు. బాలిక మృతదేహాన్ని కారులో డిక్కీలో పడేసిన అనంతరం స్కూల్ కు వెళ్లాడు. ఎవరు లేని సమయంలో కారు డిక్కీలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి స్కూల్ వెనుక బాగంలో పడేశాడు. స్కూల్ బ్యాగ్, చెప్పులు


2లో

## భక్తిలేని చోట..

# పవిత్రత ఉండదు

## ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్

చెన్నై, (సెప్టెంబర్ 23) : తిరుపతి ప్రసాదంలో బీఫ్ టాలో ఉందన్న వార్త అసహ్యాన్ని కలిగించిందని ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ చెప్పారు. హిందూ దేవాలయం భక్తులచే నిర్వహించబడాలి కానీ ప్రభుత్వాల ఆధీనంలో ఉండకూడదన్నారు. ఈ సంఘటన అసహ్యాకరమైనదని.. భక్తులకు ఇచ్చిన ప్రసాదంలో జంతు కొవ్వు కలిసి ఉండడం మహాపరాధంగా పేర్కొన్నారు. హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడానికి వాటిని భక్తులు ఆధీనంలో ఉంచాలని ఉద్ఘాటించారు. అందుకే భక్తులే ఆలయాలు నడిపాలని.. ప్రభుత్వాలు గుడులపై తమ పెత్తనాన్ని విడనాడాలని తామంతా కోరేదన్నారు. వివాదాన్ని ప్రస్తావిస్తూ, సద్గురు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేసారు. గొడ్డు కొవ్వు కలిసిన



2లో

# సిఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ


- వరదబాధితులకు 50 లక్షల చెక్కు అందచేత

హైదరాబాద్, (సెప్టెంబర్ 23) : ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందతూనే ఉన్నాయి. తాజాగా సినీ నటుడు మహేష్ బాబు దంపతులు రూ.50 లక్షలు విరాళం అందజేసారు. కథానాయకుడు మహేశ్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో



మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తదుపరి చిత్రంలో ఆయన ఈ లుక్‌లో కనిపించనున్నారని

2లో



## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 23) : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియారీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
మంగళవారం 24 -09- 2024
వరంగల్


# సంపాదకీయం

## తిరుమల పవిత్రతను సవాల్‌గా తీసుకోవాలి

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కాస్తా రాజకీయ విమర్శలకు దారితీయడం దారుణం. నిజానికి ఇక్కడ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కోట్లాది మంది హిందువులను దారుణంగా మోసం చేశారు. జగన్ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందన్న విషయం తేలినందున ఎవరు కల్తీ చేశారో..గుర్తించాలి. ఆ సంస్థపై చర్య తీసుకోవాలి. కల్తీ నెయ్యి సరఫరా జరుగుతున్నదని తెలిసీ ఎందుకు ఇలా చేశారన్నది కూపీ లాగాలి. హైందవేతరులు టిటిడి ఛైర్మన్‌గా ఉన్నందున వారికి దీవుడిపైనా, ఆలయ పవిత్రతపైనా పెద్దగా పట్టింపులు, నమ్మకాలు లేకపో వచ్చు. ఇప్పుడు చంద్రబాబు తిరుమల విషయంలో ఓ ప్రత్యేక చట్టం చేసి పవిత్రతను కాపాడేందుకు రంగంఓలకి దిగాలి. హైందవేతరులు ఎవరు కూడా తిరుమల బోర్డు ఛైర్మన్లుగా, సభ్యులుగా ఉండకుండా చట్టం తీసుకుని రావాలి. తిరుమలకు సంబంధించినంత వరకు అన్యమ త ఉద్యోగులు అక్క పనిచేయకుండా నిర్ణయం తీసుకోవాలి. అలా ఎవరైనా ఇప్పటికీ ఉంటే వారిని పంపించి వేయాలి. తక్షణ కర్తవ్యంగా ఈ పనిచేసి దెబ్బతిన్న భక్తుల మనోభావాలకు ఉపశమనం కలిగించాలి. ఇక నెయ్య విషయంలో కూడా తిరుమల మరో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దేవదేవుడికి కోట్లాది రూపాయల సంపత్తి ఉంది. గోశాలలు ఉన్నాయి. గోవులు ఉన్నాయి. భక్తులు గోవులను దానం చేయడానికి సిద్దంగా ఉన్నారు. అందువల్ల టిటిడి ఆధ్వర్యంలో గోశాలలను నిర్వహిం చాలి. ప్రత్యేక నెయ్యి, పాల ఉత్పత్తులను తయారు చేసుకునే ప్రయత్నా లకు శ్రీకారం చుట్టాలి. దీంతో గో సంరోణ కూడా జరగగలదు. తిరుమల శ్రీనివాసుడికి డబ్బుల కొదవ లేనందున గోవుల పెంపకం పెద్ద కష్టమేమీ కాదు. శ్రీవారి లడ్డూకున్న పవిత్రతను కాపాడేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకోవాలి. తిరుమల ప్రసాదాల నాణ్యత పెంచాలి. ఆచారాలను మరింత పకడ్బందీగా కొనసాగించాలి. రాజకీయాలకు దూరంగా తిరుమల వ్యవహారాలను నడించాలి. తిరుమలో లడ్డూ మొదలుకుని ఏ ప్రసాదం రుచి చూసినా..అద్భుతంగా ఉంటుంది. అది మరోచోట దొరకదు. కానరాదు. ఇదంతా ఆ అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడి మహత్యం అని శ్రీవారి భక్తులు విశ్వసిస్తారు. శతాబ్దాలుగా తన ప్రాశస్త్యం నిలుపు కొంటూ వచ్చిన లడ్డూను నాణ్యతను గత జగన్‌రెడ్డి ప్రభుత్వం దెబ్బతీయ గలిగింది. వారి స్వార్థం కోసం తిరుమలను దుర్వినియోగం చేశారు. టిటిడి ఛైర్మన్లుగా క్రిష్టియన్లను నియమించినా సనాతన హిందూ ధర్మ సంస్థలు నోరు మెదపలేదు. అలాగే ఇటీవలి కాలంలో లడ్డూ నాణ్యత దారుణంగా పడిపోయింది. గతంలో తిరుమల లడ్డూ ఘుమఘుమ లు వెదజల్లేవి. ఈ మధ్య కాలంలో ఆ ఘుమఘుమలు మాయమయ్యాయి. లడ్డూ కూడా ఎండిపోయినట్టుగా ఉంటోంది. ఇలా జరగడానికి తిరుమల తిరుపతి దేవస్థానం గత పాలకవర్గం నిర్వాకమే కారణం. నాసిరకం నెయ్యితో పాటు జీడిపప్పు, కిస్మిస్‌లు కూడా నాణ్యమైనవి వాడకపోవ డంతో లడ్డూ తన రుచిని,నాణ్యతను కోల్పోయింది. ఇప్పుడు లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని తేలింది. ఈ మహా పాతకానికి ఎవరు కారణం అన్నది తేల్చాలి. కాంట్రాక్టర్లను ఎందుకు మార్చారన్నది తేలాలి. గత పాలక మండలి రేటు తగ్గించిన కారణంగా నెయ్యి సరఫరాదారులు కల్తీ నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన ఆవు నెయ్యిని పేరొందిన కంపెనీలు బహిరంగ మార్కెట్‌లో కిలో 800 రూపాయల వరకు విక్రయిస్తుండగా టీటీడీ పాలక మండలి మాత్రం రూ.400 కంటే తక్కువకు నెయ్యి టెండర్లను ఖరారు చేసింది. ఈ తప్పుడు నిర్ణయం కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయింది. మహా ప్రసాదాన్ని కలుషితం చేసి భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారు. ఆ దేవదేవుడికి అపచారం చేశారు. శ్రీవారిపై భయం ఉన్నవాళ్లు ఇలా చేయరు. ఇంతటి దారుణానికి ఒడిగట్టరు. కాసుల కక్కుర్తి కారణంగా ఈ ధరలకు దిగారని తెలుసుకోవచ్చు. భక్తుల సొమ్ము తోనే ప్రసాదాలకు అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేస్తారు. ఇందులో నాణ్యత విషయంలో రాజీపడి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. అలాంటప్పుడు ఇలా ఎందుకు చేశారన్నది విచారణ చేయించాలి. నెయ్యి కల్తీ జరిగిందా? లేదా? అని నిర్ధారించే ల్యాబ్‌లు తిరుపతిలో లేవు. అందుకే ఇష్టా రాజ్యంగా కల్తీ నెయ్యి సరఫరా సాగింది. నాటి పాలక మండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి.. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోసం ఆ దేవదేవుడిని ముడిసరుకుగా వాడుకున్నారు. గత ఐదేళ్లుగా రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో శ్రీవారి సన్నిధిలో అవినీతి పేరుపోయింది. విఐపి టిక్కెట్లను కూడా అమ్ముకున్నారంటే ఎంతకు దిగజారారో తెలుసుకోవచ్చు. నాణ్యమైన నెయ్యి కావాలంటే తక్కువ ధరకు ఇవ్వలేమని పేరున్న సంస్థలు స్పష్టం చేసినప్పుడు..ఇతరులు తక్కువకు సరఫరా చేస్తామంటే ఒప్పు కోవడంలోనే గోల్‌మాల్ జరిగింది. కనీస పాపభీతి కూడా లేకుండా దేవుడిపైన నమ్మకంతో భక్తులు సమకూర్చిన సొమ్మకే కన్నం వేశారు. కమిషన్ల పర్వానికి తెరలేపారు. ప్రముఖులకు దేవుడిపై ఉన్న భక్తిని ఆసరాగా చేసుకొని వ్యక్తిగత పలుకుబడి పెంచుకున్నారు. మొత్తంగా తిరుమలను కలుషితం చేశారు. ఈ క్రమంలో పాలక మండలిలో సభ్యులుగా నియమితులవడానికి పోటీ పెరిగిపోయింది.

## భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు; ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు. క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్-మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్-అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.

## టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు

నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు భక్తులకు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం చంద్రబాబుని పవన్ కళ్యాణ్ కోరారు. గత పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని చూసిందని అన్నారు. ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు. టీటీడీ ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీలు, పలు హిందూ ధార్మిక సంస్థలు బాధ్యతగా, బలంగా స్పందించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు. తిరుమల శ్రీవారికి రాజులు, భక్తులు కొన్ని శతాబ్దాలుగా నగలు, ఆభరణాలు అందజేశారని తెలిపారు. ఆ ఆభరణాల జాబితాను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కళ్యాణ్ కోరారు. స్థిరాస్తులను అమ్మేయాలని చూసినవారు శ్రీవారి ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా ఉన్నారా లేదే అనేదానిపై దృష్టిపెట్టాలని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి స్పెషల్ దర్శనం కోసం రూ.10,500 తీసుకున్నారని.. భక్తులకు మాత్రం బిల్లు రూ.500కే ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మిస్తామని అప్పటి పాలకులు చెప్పారని అన్నారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? అనే అంశాలపై సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని కోరారు. ఎంత మేరకు శ్రీవాణి ట్రస్ట్ ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాలని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష చేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఢిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు

వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో ఢిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ డంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..ఢిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజ్రీవాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు(రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు ఢిల్లీకి సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

### భక్తిలేని చోట..పవిత్రత ఉండదు

కాకుండా భక్తుల ఆధీనం నడవాలి. భక్తి లేని చోట పవిత్రత ఉండదు. హిందూ దేవాలయాలు ప్రభుత్వ పరిపాలన ద్వారా కాకుండా భక్తులైన హిందువులచే నిర్వహించబడమే మంచిది. అని ఆయన రాసుకొచ్చారు. ప్రఖ్యాత తిరుపతి దేవస్థానంలోని ప్రసాదంలో బీఫ్ టాలో మిళితమైందని వచ్చిన వార్తలకు ప్రతిస్పందనగా ఆయన ఈ ట్వీట్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి.

## గుజరాత్‌లో దారుణ ఘటన

తరగతి గదిలో పడేశాడు. సాయంత్రం కూతురు ఇంటికి రాకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు వెతికారు. పాఠశాల ఆవరణంలో వెతకగా స్కూల్ వెనుకభాగంలో బాలిక మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపాల్‌ను గోవింద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. తానే చంపినట్లు ఒప్పుకోవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం

వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్దాలు వ్యాప్తి చేసినా - రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## సిఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ

సమాచారం. మహేశ్‌బాబు, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి

పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సమతుల ఆహారాన్ని తీసుకోవాలి

### -అంగన్వాడీ టీచర్ : కల్పన



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(కొడిమ్యాల) సెప్టెంబర్ 23 :** జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలం,నమిలికొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-3 లో సోమవారం పోషణ అభియాన్ లో భాగంగా రజిత అనే గర్భిణీ కి అంగన్వాడీ టీచర్ కల్పన అధ్వర్యంలో ఘనంగా సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకొని వాడాలని,సమతుల ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పద్మ,పిల్లలు,వారి తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- మరమ్మత్తు పనుల్లో తీవ్ర జాప్యం**
**- అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం**
**- పనులు జాప్యంపై మంత్రి ఉత్తమ్ మరియు ఇరిగేషన్ కార్యదర్శి కి ఫోన్**
**- పంటలు ఎండిపోతున్నాయని రైతుల్లో ఆందోళన**
**- పంటలకు సాగునీరు విడుదల చేయాలని తుమ్మల ఆదేశం**




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు ఎన్.ఎస్.పీ ఎడమ కాలువ మరమత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రైతులకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కూసుమంచి మండలం మల్లాయిగూడెం వద్ద సాగర్ కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ మరమ్మత్తుల పనుల్లో జాప్యం అధికారుల మధ్య సమన్వయ లోపంపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.ఎస్.పీ కాలువ మరమ్మత్తు పనులు నత్త నడకన సాగుతున్న తీరుపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తో మంత్రి మాట్లాడారు. పనులు జాప్యం పట్ల రైతులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇది నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం అయితే చర్యలు తప్పవన్నారు. సాగర్ ఆయకట్టు కింద పంటలు ఎండిపోతున్నాయని వ్యక్తం చేశారు. ప్రధానంగా వైరా ,కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి ప్రాంతాలలో సాగర్ నీరు రాక పంటలు దెబ్బ తినే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించేలా సర్వశక్తులు ప్రయత్నించాలన్నారు. రైతన్నలకు ఎలాంటి కష్టం నష్టం రాకుండా చూసుకోవడమే మన కర్తవ్యం అన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా సాగునీరు తక్షణమే అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేపు ఉదయం లోగా పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.

# యుద్ధప్రాతిపదికన పనులు చేసి కాల్వను పునరుద్ధరించాలి

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**-నిరంతరాయంగా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలి**
**-పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను మంత్రి పరిశీలన**




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను నిరంతరాయంగా, యుద్ధ ప్రాతిపదికన చేసి పూర్తి చేయాలనీ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు చేసే ప్రాంతంలో లైటింగ్ సరిపడేంత లేకపోవడం గమనించిన మంత్రి లైట్లు ఏర్పాటు చేసి పనులు నిరంతరాయంగా చేసి పూర్తి చేయాలనీ ఆదేశించారు. పనులు ఆశించిన మేరకు పురోగతిలో లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి సామర్థ్యం మేరకు పనులు నిర్వహించి కాల్వ పునరుద్ధరణ చేసి రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పరిశీలన కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు**
**-రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి**
**-అక్టోబర్ నెలలో నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం**
**-నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం మంత్రులు నేలకొండపల్లి లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా నియమించబడిన సీతారాములు, ఉపాధ్యక్షులుగా నియమితులైన సురేష్, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గతం కంటే మెరుగ్గా రైతులు, పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో పాటు పడతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లను మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతు లను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. క్వింటాల్ కు వేయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధర పై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నేలకొండపల్లి మార్కెట్ మంచి పనితీరు కనబరుస్తుందని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

పాలేరు నియోజకవర్గంలో మంజూరు చేసిన మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్ల మంజూరు చేశామని మంత్రి తెలిపారు. అమెరికా రోడ్ల మాదిరిగా ఖమ్మం రోడ్లను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. ప్రతి నెల 400 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 70 వేల ఎకరాల సాగునీరు అందించామని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగునీరు అందించామని అన్నారు. పామాయిల్ సాగు చేసి మరింత లాభం పొందాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంగా ప్రమాణం చేసిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రైతులకు ఏ కష్టం వచ్చినా పార్టీలకతీతంగా అక్కున చేర్చుకొని పనిచేయాలని, వచ్చిన పదవికి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లా, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు నష్టపోయాయని అన్నారు. సీఎం వరద ప్రాంతాలలో పర్యటించి పునరావాస చర్యలు, వరద సహాయక చర్యలు పర్య వేక్షించారని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూపాయి సహాయం రాకపోయినా, నష్టపోయిన ప్రతి ఇంటికి 16,500 రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ చేశామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల పరిహారం అందజేస్తామని అన్నారు. వరదల వల్ల నీటిపారుదల రంగంలో అనేక చెరువులు, సాగర్ కాలువ 4 చోట్ల దెబ్బ తిన్నప్పటికీ యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేశామని అన్నారు. పాలేరు దిగువన ఉన్న రైతాంగానికి కూడా సాగు నీరు అందిస్తామని అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేకసార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో చాలా కాలంగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించేందుకు అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, మువ్వ విజయ్ బాబు, సాదు రమేష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# రాహుల్ గాంధీ దేశాప్రజలకు క్షమాపణ చెప్పాలి

## - డా జాడి రామరాజు నేత




**వరంగల్ జిల్లా (హన్మకొండ) సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు :** సోమవారం రోజున బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిదిగా హన్మకొండ దళిత మోర్చా జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం కు హాజరైన హన్మకొండ ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర %శీ% రాకముందు నుండి దళితబహుజన వర్గాలపై సమయం దొరికినప్పుడల్లా నాటి జహర్ లాల్ నెహ్రూ నుండి నేటి నాఖిల్ రాహుల్ ఘండి అలియాస్ రాహుల్ గాంధీ వరకు దళితులపై విషం సిమ్ముతూనే ఉన్నారని అన్నారు, అదే విదంగా భారత రాజ్యాంగ ను తుచ తప్పకుండ అమలు చేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు , నాడు జహర్ లాల్ నెహ్రూ మహిళ లను చట్టసభలోకి రాకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ నాటి ప్రధాన మంత్రి జహర్ లాల్ నెహ్రూ కదా అని అన్నారు, అదే విదంగా మహిళ లకు 33%రిజర్వేషన్ బిల్లు కోసం మొదటి న్యాయశాఖమంత్రి రాజ్యాంగనిర్మాత డా బాబా సాహెబ్ అంబెద్కర్ ను నిండు పార్లమెంట్ లో అవమాన పరచి రాజీనామా చెయ్యడానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులు జహర్ లాల్ నెహ్రూ అవుతే అంబేద్కర్ కోరుకున్న 33% మహిళా బిల్లును ఆమోధించి చట్టం తీసుకొంచింది బీజేపీ ప్రభుత్వం అని అన్నారు, అదే విదంగా రాహుల్ గాంధీ దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుని గా విదేశాలకు వెళ్లి దేశం లో ఉన్న చట్టాలను అగౌర పరుస్తున్నారని అన్నారు,అదేవిదంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ,ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం శుద్ధి చేసి పులామాల వేసినారు, తర్వాత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన అమెరికా లో భారతదేశ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు తమ గవర్నమెంటు వచ్చాక రిజర్వేషన్లు రద్దు చేస్తామని దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మాట్లాడిన కారణంగా భారతదేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముడుసు స్టాలిన్, జిల్లా సెక్రెటరీ నల్ల రవీందర్, ఎస్సి మోర్చ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి బండి వినయ్ సాగర్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# జెమిలి ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వ హక్కులు కలరాయడమే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( చర్ల మండలం), తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 23 :** బిజెపి ప్రతిపాదిస్తున్న జెమిలి ఎన్నికలు అనే విధానం భారత దేశ ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టులాంటిదని జమిలి ఎన్నికల ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ,సమైక్య రాష్ట్రాల స్ఫూర్తికి జమిలి ఎన్నికలు పూర్తి వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి పేర్కొన్నారు. సిపిఎం గాంధీ సెంటర్ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియంతృత్వ పాలనకు బీజాలు వేయటానికి జమిలి ఎన్నికల విధానాన్ని బిజెపి తీసుకొస్తుందని సిపిఎం విమర్శించింది.రాష్ట్రాల హక్కులను కాలు రాస్తూ ప్రజాస్వామ్యకు విలువలకు తిలోదకాలు ఇచ్చేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుందని బ్రహ్మచారి పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజకీయ గుత్తాధిపత్యం కోసం ఆరాటపడుతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజకీయ వ్యవస్థలో నియంతృత్తో పాలన సాధ్యం కాదని ప్రజలు దీన్ని అంగీకరించరని బిజెపి గుర్తించాలన్నారు .ఎన్నికల ముందు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి రాజ్యాంగ విరుద్ధమైనటువంటి అంశాలను తెర మీదకి తెచ్చి ప్రజా సమస్యలను పక్కకు నెట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఎం పేర్కొన్నది. జెమిలి ఎన్నికల ఆలోచన విధానానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక లౌకిక శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సిపిఎం పేర్కొన్నది. చర్ల గ్రామపంచాయతీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ,అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. గ్రామపంచాయతీ వస్తున్న ఆదాయం అభివృద్ధికి నోచుకోని కాలనీలో, వార్డుల్లో ఖర్చు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను కల్పించడానికి అవసరమైన డాక్టర్లను సిబ్బందిని నియమించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సొంత ఇంటి పథకం అమలు శ్రీకారం చుట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది .సిపిఎం శాఖా మహాసభ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను మండల కార్యదర్శి మచ్చా రామారావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాఖ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ ,పార్టీ నాయకులు వరలక్ష్మి ,గోపాల్, షారుని, సూరమ్మ, ప్రకాష్ సృజన్ ,విశ్వంత్, జయదీప్, అజిత్ ,నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్యాకేజ్ 22 పనులపై దృష్టి సారించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

## - నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో భేటీ




**కామారెడ్డి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 23 :** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కాళేశ్వరం ప్యాకేజీ 22 పనులు పై భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి భేటీ అయిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్: సోమవారం తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన కాళేశ్వరం ప్యాకేజీ 22 పనులు పై జరిగిన రివ్యూ మీటింగ్ లో మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్. భూంపల్లి, కాటేవాడి, మోతే, ప్రాంతలలో రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కోరడం జరిగింది. ఈ పనులు పూర్తి అయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది అని ఎమ్మెల్యే మదన్ మోహన్ గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి కి తెలిపారు. ఈ సమావేశంలో ఇంజనీర్ %ఒ% చీఫ్ అనిల్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## -మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( భద్రాచలం), తెలంగాణ ముచ్చట్లు :** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని,భద్రాచలం గోదావరి కట్టను ప్రతిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను ప్రతిష్టపరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉ ందని ఎంపీగారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భూక్య రంగ,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్,దర్శి సాంబశివరావు, ఉబ్బ వేణు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూప దేవిపాల్గొన్నారు.

# సూర్య ఆరోగ్య సంస్థ ద్వారా లింగంపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

## - ఐ ఎస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 158 మందికి ఉచిత పరీక్షలు మందులు పంపిణీ




**కామారెడ్డి జిల్లా , తెలంగాణ ముచ్చట్లు, సెప్టెంబర్ 23 :** సూర్య ఆరోగ్య సంస్థ నిజామాబాద్ మరియు ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్.డి) స్వచ్ఛంధ సంస్థ కామారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలో కాలానుగుణ వ్యాధులు వ్యాపించడంతో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి మరియు నివారణ చర్యలు చేపట్టడానికి, అవగాహన కార్యక్రమాల తో పాటు ఉచిత ఆరోగ్య శిబిరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో వైద్యాధికారి డా.ఆస్మా అఫ్షీన్ రోగులను పరీక్షించి వారికి వ్యాధులు పట్ల అవగాహన కల్పించడం జరిగింది ఈ శిబిరంలో 158 మంది రోగులను పరీక్షించి ఉచితముగా తగిన మందులను పంపిణీ చేయడం జరిగింది. స్వచ్ఛంద సంస్థలు మరియు వైద్య ఆరోగ్యశాఖ గ్రామంలోని ఆరోగ్య అవసరాలను గుర్తించి ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వచ్చిన రోగులు గ్రామ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాజేంద్ర విక్రమ్, అమృత రాజేందర్, వినోద్ కుమార్, ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్.డి) స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు సోలంకి రవళి, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, ఏ.ఎన్.ఎం సంగీత, లలిత, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మాజీ సర్పంచ్ గుండెల్లి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రావు, గ్రామాభివృద్ధి ప్రతినిదులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు 244 కోట్ల రూపాయల నిధులు కోరుతూ

# పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్:



**కామారెడ్డి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 23 :**ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే వెనుకబడిన నియోజకవర్గమని సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ నందు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ని కలిసి వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి (అంగన్వాడీ నిధులు మంజూరు, నూతన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం %ఒ% మరమత్తులు, తండా మరియు గ్రామల రోడ్లు, వంతెనలు) నిర్మాణం కొరకు 244 కోట్ల రూపాయల నిధులు కోరుతూ ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

# జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన రాహుల్ విద్యార్థిని జస్విని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( దుమ్ముగూడెం మండలం, తెలంగాణ ముచ్చట్లు :** దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం ఏ హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థిని వాలీబాల్ అండర్-17 బాలికల విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని కొట్టె జెస్విని జోనల్ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, జోనల్ నుండి జిల్లా స్థాయి కి ఎంపికైన జస్విని లను రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డి ఎన్ కుమార్ తో పాటు ప్రిన్సిపాల్ వర్మ రాజు,సీనియర్ అధ్యాపకులు ఎంవీల్ నరసింహారావు, జి పి రామారావు, బి క్రాంతికుమార్, తెలియజేశారు.



# చొప్పదండి ఆర్నకొండ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

## - తహసిల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నాలో మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** చొప్పదండి పట్టణంలోని మరియు ఆర్నకొండల్లో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో 200 మంది లబ్ధిదారులతో కలిసి బిజెపి నాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేసి నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గత పది నెలలుగా ఏ ఒక్కరోజు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు ఉచిత కరెంటు తారక మంత్రమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులైన డబుల్ బెడ్ రూమ్ లకు మంచినీటి సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇంటింటికి ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీసం కరెంట్ కనెక్షన్ ఇవ్వడం లేదని 2022 డిసెంబర్లో లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా ఇండ్లపై నంబర్లు రాయకపోవడంలో మతలబు ఏమిటో వివరించాలని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలు అయినా కూడా పది లక్షల రూపాయల వెచ్చించి కరెంటు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నాలుగు కోట్లతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారిపోయాయని ఒకవైపు పేద లబ్ధిదారులు పశువుల కొట్టాల్లో పూరి గుడిసెల్లో తాటిపత్రుల కింద వర్షాలకు నానా అగచాట్లు పడుతుంటే కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మేకలు గొర్రెలు బర్రెలు నివాసం ఉండడం ఎంతవరకు సమంజసమో కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం చొప్పదండి తాసిల్దార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు జిల్లా కార్యదర్శి చెపురి సత్యనారాయణ, మొగిలి సారయ్య, జక్కుల శంకర్,రాజన్నాల రాజు,కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, గుండేటి శివకృష్ణ, తాడురీ రామకృష్ణ,జిట్ట కుమర్ , గుర్రం సమరసింహారెడ్డి, తాడురి శివకృష్ణ, పెద్ది వీరేశం,అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, పొన్నల అజయ్ , లబ్ధిదారులు లక్ష్మి శారద విజయలక్ష్మి బోయిన శాంత, కడారి కనకమ్మ, మానుపాటి శాంత, మాచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొదురుపాక రైతు వేదికలో రైతునేస్తం

## -రైతులందరూ హాజరు కావాలి

## -మండల వ్యవసాయ అధికారి : ప్రణీత



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(బోయినిపల్లి), తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 23 :**రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక రైతు వేదికలో నేడు మంగళవారం “రైతునేస్తం” కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలతో వాతావరణాన్ని,పంట కాలాన్ని అనుసరించి రైతులు తీసుకునే చర్యల గురించి రైతులకు ముఖాముఖీ అనే కార్యక్రమాన్ని రైతువేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించ బడుతుందని,కావున మండలంలోని రైతులు సకాలంలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రణీత వెల్లడించారు. చర్చించే అంశాలు రబీ కంది సాగులో యాజమాన్య పద్ధతులు, రబీలో సాగు చేసే పెసర, మినుము పంటలలో యాజమాన్య పద్ధతుల పై అవగాహన ఉంటుంది.

# 1990-91 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 23 :** 1990-91 విద్యా సంవత్సరంలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు 34 సంవత్సరాల తరువాత కొత్తపల్లి పట్టణంలోని ఓ స్థానిక ప్రవేటు ఫంక్షన్ హాలులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హాజరయినా అందరి సమక్షంలో జరుపుకున్నారు,ఈయొక్క కార్యక్రమంలో హాజరయినా పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఇప్పుడు వారు చేస్తున్న ఉద్యోగలను, వ్యాపారాలను ఒకరోజు వదిలి వారి వయస్సును కూడా మరచి అందరూ తమ ఆట పాటలతో చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు,చాలా సంవత్సరాలకు ఒకరినొకరు కలుసుకోవడంతో ఆనందాలను పంచుకున్నారు, కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు, మరణించిన కొందరి స్నేహితులకు ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు, తదానంతరం హాజరయినా విద్యార్థులకు ప్రతి ఒక్కరికి సన్మానం చేశారు, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేసుకుంటామని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు, నిరుపేదలకు ఎంతోమందికి ఆర్థిక సహాయం చేశామని ఇకముందు కూడా వీలయితే చేస్తామని 1990-91పదవతరగతి విద్యార్థిని విద్యార్థులు తెలిపారు.

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని అనుచరుల విస్తృత ప్రచారం

## - గ్రామగ్రామాన పట్టభద్రులకు ఎన్రోల్మెంట్ పై అవగాహన

## - మేము సైతం అంటూ ముందుకొస్తున్న యువ సైన్యాలు

## - మారుమూల గ్రామాలలో చాపకింద నీరులా ప్రచారాలు





**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు :** హుజురాబాద్ కరీంనగర్: త్వరలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రధాన అనుచరులు, అభిమానులు గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు వంద మంది బృందాలుగా ఏర్పడి ఎమ్మెల్సీ పరిధిలోని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలలోని పట్టణాలతో పాటు మారుమూల ప్రాంతాలలో తిరుగుతూ నరేందర్ రెడ్డి పేరును విస్తరింపజేస్తూ చాపకింద నీరులా ప్రచారాలు చేపడుతున్నారు. పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పిస్తూ ఎన్ రోల్ మెంట్ పత్రాలను అందజేస్తున్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడం కోసం నిరంరతం కృషి చేసే సత్తా కలిగిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మేధావులను, పట్టభద్రులను కోరుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రచారం ఊపందుకోగా మరో వైపు అతని అనుచరులు, అభిమానులు ప్రత్యర్థి అభ్యర్థులకు అంతుచిక్కని విధంగా ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఎన్రోల్మెంట్ పత్రాలను అందించినట్లు తెలుస్తోంది. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించుకునేందుకు మేము సైతం అంటూ పని చేయడానికి యువ సైన్యాలు ముందుకు వస్తున్నాయి. దీంతో నాలుగు జిల్లాల్లో నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచారం జోరం దుకుంటుంది.


# జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆటల పోటీలకు స్పోర్ట్స్ కిట్ వితరణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (జూలూరు పాడు మండలం) సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడు మండలం జూలూరుపాడు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల జోనల్ స్థాయి క్రీడల అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు సహకారంతో తెలంగాణ రాష్ట్ర జేఎస్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మందా రంజిత్ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ఉపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు భవిష్యత్తులో పాఠశాలకు మా కుటుంబ సభ్యుల సహాయ సహకారంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొప్పాయి పండు రూపంలో దర్శనమిస్తున్న వినాయకుడు

## -స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(వేములవాడ) సెప్టెంబర్ 23తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం లోని నగునూరి వేణు-మంజుల దంపతుల ఇంటి ఆవరణలోని పెరటిలో బొప్పాయి చెట్టుకు వినాయకుని ఆకారాన్ని పోలిన బొప్పాయి పండు కాసింది. బొప్పాయి పండు రూపంలో దర్శన్మిస్తున్న వినాయకుడిని దర్శించుకోవడానికి జనం తండాలుగా బారులు తీరి వినాయకుని రూపంలో ఉన్న బొప్పాయి పండుకు దణ్ణాలు పెట్టుకొని భక్తులు వెళ్తున్నారు.

# కామారెడ్డి లో బాంబే క్లాత్ షోరూం ప్రారంభం..

## - సెల్ఫీలతో మునిగిపోయిన బ్రహ్మానందం అభిమానులు..

## - స్వాగతం పలికిన బాంబే క్లాత్ యాజమాన్యం మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ





**కామారెడ్డి జిల్లా సెప్టెంబర్ 23తెలంగాణ ముచ్చట్లు :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో హాస్యనటుడు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన బాంబే క్లాత్ షాపింగ్ మాల్ ను ప్రారంభించేందుకు బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా వచ్చారు. బ్రహ్మానందం కు బాంబే క్లాత్ యాజమాన్యం మున్సిపల్ చైర్పర్సన్ స్వాగతం పలికారు ఈ సందర్భంగా బాంబే క్లాత్ హౌస్ లో బ్రహ్మానందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బ్రహ్మానందం అభిమానులు భారీగా బాంబే క్లాత్ కు తరలివచ్చి ఆయనను తిలకించారు. అలాగే అభిమానులు బ్రహ్మానందంతో సెల్ఫీ ఫోటోలు దిగేందుకు ముందుకు వచ్చారు. సుమారు 15 నిమిషాల పాటు బ్రహ్మానందం బాంబే క్లాత్ హౌస్ లో సందడి చేసి వెళ్లిపోయారు. ప్రారంభోత్సవంలో షో రూమ్ యజమానులు వీటిలాల్ వీటి రాజ్ కుమార్ సిబ్బంది మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# కందుకూరు మండలం మెపాడు గ్రామంలో, "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం

## - ఈ సందర్భంగా పలు ఇళ్లకువెళ్లి, ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు సెప్టెంబర్-23తెలంగాణ ముచ్చట్లు : నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ పెంపుదల, మెగా డిఎస్సి , ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటవ తేదీన జీతాలు లాంటి ఎన్నో హామీలను ఈ వంద రోజుల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. పంచాయతీల్లో ఇకనుంచి అభివృద్ధి పరుగులు పెడుతుంది అని ఇంటూరి నాగేశ్వరరావు సభను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేము జవాబుదారీగా ఉండదలుచుకున్నాం. అధికారులు బాధ్యతగా, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు విడుదలవుతాయి. రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలి. కౌలు రైతులందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే, ప్రకృతి వైపరీత్యాల పల్ల పంట నష్టపోయినప్పుడు తప్పక సాయం అందుకోవచ్చు. ఆర్.డి.యెస్.యెస్.స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే కోరారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని 1.8 నుంచి 4.3 లక్షలకు పెంచడం జరిగింది. త్రాగునీటి పథకాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. డ్వాక్రా సంఘాలకు 3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని పది లక్షలకు పెంచడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై త్వరలో జరగబోయే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాను అనిఎమ్మెల్యే చూసించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, తహసిల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే



కావాలి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : ట్రంక్ రోడ్డు పై వ్యాపారులు కలిగిస్తున్న ట్రాఫిక్ అంతరాయన్ని నివారించడానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కన, షాపుల ఎదుట వాహనాలను పార్క్ చేసుకునే విధంగా స్థలం కేటాయిస్తూ పోల్స్ ను నాటే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. పోల్ లోపల ఎలాంటి వ్యాపారాలు నిర్వహించకుండా, పోల్ అవతల మాత్రమే వ్యాపారాలు చేసుకునే విధంగా వారికి స్థలం కేటాయిస్తూ మున్సిపల్, పోలీస్ అధికారుల సమన్వయంతో పనులను చేపట్టనున్నారు. బిపిఎస్ సెంటర్ లో జరుగుతున్న ఈ పనుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని కోరారు..

# లింగ నిర్ధారణ పరిశ్రమ నిర్వహిస్తే కఠిన చర్యలు.. డిప్యూటీ డిఎంహెచ్ ఓ

## డాక్టర్ ఎం. ప్రియం వద



కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : ఉప ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాధికారిణి డాక్టర్ యం. ప్రియం వద అధ్యక్షతన సోమవారం జరిగి%శీ%ది . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరమనిఅన్నారు. అలాంటివి ప్రోత్సహించకూడదని, పుట్టబోయేది ఆడబిడ్డ , మగ బిడ్డ అని అడగకూడదని పేర్కొన్నారు., ముఖ్యంగా పట్టణంలో స్కానింగ్ సెంటర్ల మీద నిఘా ఉంచి అలాంటి కేంద్రాలపై తగిన చర్యలు తీసుకునే విధంగా అడ్వజరీ కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని రఘు డయాగ్నస్టిక్ సెంటర్ , సురక్ష హాస్పిటల్ , న్యూ లైఫ్ హాస్పిటల్ , శారద నర్సింగ్ హోమ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పి సి పి ఎన్ డి టి 1994 చట్ట ప్రకారం ఎవ్వరు లింగ నిర్ధారణ పరీక్షలు చేయవద్దని చెప్పారు. అలాంటి వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ప్రతినెల స్కానింగ్ పరీక్ష వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసి నివేదికలను పంపాలని తెలిపారు .ఈ కమిటీ సమావేశంలో కందుకూరు ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ యం.సుగుణ కుమారి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తులసీరామ్ ఎం పి హెచ్ ఈ ఓ షేక్ అరిపుల్లా పాల్గొన్నారు .

# పొలం పిలుస్తుంది కార్యక్రమం ను విజయవంతం చేయాలి.. ఏ డి ఏ పి. అనసూయ



కందుకూరు టౌన్, తెలంగాణ ముచ్చట్లు : సబ్ డివిజన్ పరిధిలోని కందుకూరు, వలేటివారిపాలెం,లింగసముద్రం,గుడ్లూరు, ఉలవపాడు మండలాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే వ్యవసాయ కార్యక్రమం పొలం పిలుస్తోంది కార్యక్రమం వారంలో రెండు సార్లు మంగళ, బుధ వారాలలో ఉదయం ఒక గ్రామం మధ్యాహ్నం ఒక గ్రామం లో జరుగుతుందని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి. అనసూయ అన్నారు. స్థానిక ఏ డి ఏ కార్యాలయంలో ఏవో, సిబ్బందిలు సమీక్ష సమావేశం సోమవారం జరిగింది., ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖలు అయినఉద్యాన,పశు సంవర్ధక,మార్కెటింగ్,శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు., క్షేత్రం స్థాయిలో,పొలాలను పరిశీలించి,రైతులకు తగు జాగ్రత్తలు,సూచనలుతెలియజేసి వినూత్నమైన మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు పొందాలని చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమెట్ కోరారు.ఈ కార్యక్రమంలో కందుకూరు, వి వి పాలెం,గుడ్లూరు వ్యవసాయాధికారులు వి రాము, ఎం.హేమంత్ భరత్ కుమార్ మరియు బి. రవి కుమార్ పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు ఆపన్న హస్తం అందించిన వీరవాసరం మండలం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : సోమవారం వీరవాసరం మండలం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది భీమవరం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి విజయవాడ వరద బాధితులకు రూ.3,04,160/- లు విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును విద్యార్థులు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగింది.

# ప్రజలకు జవాబు దారిగా ఉండాలి

## - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



తెలంగాణ ముచ్చట్లు : మండ లంలోనీ మెపాడు గ్రామంలో, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరి గింది. ఈ సందర్భంగా పలు ఇళ్లకువెళ్లి, ఈ వంద రోజులలో సాధించిన ప్రగతిని వివరించడంతో పాటు ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుఅర్జీలు స్వీకరించారు.నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలను ఆయన తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ పెంపుదల, మెగా డి ఎస్ సి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటవ తేదీన జీతాలు లాంటి ఎన్నో హామీలను ఈ వంద రోజుల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదనీ అన్నారు. చంద్రబాబు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. పంచాయతీల్లో ఇకనుంచి అభివృద్ధి పరుగులు పెడుతుందనీ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేము జవాబుదారీగా ఉండదలుచుకున్నాం. అధికారులు బాధ్యతగా, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 15 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు విడుదలవుతాయి. రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలనీ చెప్పారు.. కౌలు రైతులందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే, ప్రకృతి వైపరీత్యాల పల్ల పంట నష్టపోయినప్పుడు సాయం అందుకోవచ్చునని తెలియజేశారు.. ఆర్ డి ఎస్ ఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని రూ 1.8 నుంచి 4.3రూ లక్షలకు పెంచడం జరిగిందన్నారు.తాగునీటి పథకాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాలకు రూ .3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందనీ పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యలపై త్వరలో జరగబోయే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, తహసిల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నకు కార్యనిర్వాహణాధికారి గా పూర్తి భాద్యతలు స్వీకరించిన ముచ్చర్ల శ్రీనివాసరావు

పాలకొల్లు, తెలంగాణ ముచ్చట్లు : శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నకు తాత్కాలిక కార్యనిర్వాహణాధికారి గా పనిచేయుచున్న ముచ్చర్ల శ్రీనివాసరావు ను పూర్తి భాద్యతలు స్వీకరించు విధముగా కమిషనర్ దేవాదాయశాఖ విజయవాడ వారు సోమవారం ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. వారి ఉత్తర్వులు అనుసరించి సదరు దేవస్థానం పూర్తి భాద్యతలు స్వీకరించారు.

# సినిమా న్యూస్




# దేవర 'జాన్వీ' క్యారెక్టర్ ఎలా ఉంటుందంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీ సెప్టెంబర్ 27న థియేటర్స్ లోకి వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. తాజాగా 'దేవర' మూవీ సెకండ్ ట్రైలర్ ని కూడా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కెరియర్ లోనే 'దేవర' స్పెషల్ మూవీ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అని బజ్ చూస్తేనే అర్ధమవుతుంది. ఇక బాలీవుడ్ బ్యూటీ, అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 'దేవర'తో టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ లో ఎన్టీఆర్ జాన్వీ కపూర్ పెర్ఫార్మెన్స్ పై ప్రశంసలు కురిపించారు. మంచి టాలెంటెడ్ యాక్టర్ అంటూ కొనియాడారు. దీంతో జాన్వీ కపూర్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో చూడాలనే ఆసక్తి అందరిలో పెరిగింది. అలాగే సౌత్ లో శ్రీదేవికి చాలా మంది అభిమానులు ఉన్నారు. ఆమె కూతురు సౌత్ డెబ్యూ మూవీ కావడంతో శ్రీదేవిని గుర్తుచేసుకునే వారు చాలా మంది ఉన్నారు. సౌత్ ఆడియన్స్ ని జాన్వీ కపూర్ తన పెర్ఫార్మెన్స్ తో ఏ మేరకు మెప్పిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే తాజాగా 'దేవర' మూవీ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు జాన్వీ కపూర్ క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ గురించి ఇంటరెస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ సెకెండాఫ్ లో వస్తుందని చెప్పారు. ఆమె తంగం అనే క్యారెక్టర్ లో నటిస్తోంది. దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ చాలా యునిక్ గా ఉంటుందని తెలిపారు. కచ్చితంగా థియేటర్స్ నుంచి ఆడియన్స్ బయటకి వెళ్ళినపుడు జాన్వీ కపూర్ చేసిన తంగం క్యారెక్టర్ ని గుర్తు చేసుకుంటారని అన్నారు. సుమారు మూడు గంటల నిడివి ఉన్న సినిమాలో మొదటి భాగం అంతా కూడా దేవర క్యారెక్టర్ చుట్టూ తిరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. సెకెండాఫ్ లోనే జాన్వీ కపూర్ తంగం, ఎన్టీఆర్ వర క్యారెక్టర్స్ వస్తాయని అంటున్నారు. వీరి కథతోనే 'దేవర పార్ట్ 2'కి లీడ్ ఇచ్చే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. జాన్వీ కపూర్ కెరియర్ లో ఇదే హైయెస్ట్ బడ్జెట్ మూవీ. అలాగే స్టార్ హీరోతో చేస్తోన్న కమర్షియల్ సినిమా కూడా 'దేవర'నే. అందుకే ఆమెకి 'దేవర' సక్సెస్ చాలా అవసరం. ఈ సినిమా హిట్ అయితే జాన్వీ కపూర్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరిపోతుందని అంచనా వేస్తున్నారు. మరి ఈ మూవీ ఆమెకి ఎలాంటి పేరు తీసుకొస్తుందనేది వేచి చూడాలి.

# దేవర బెన్ ఫిట్ షోలు.. బ్లాస్ట్ అయ్యేలా రేట్లు..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 27న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతోంది. కచ్చితంగా 'దేవర' మూవీ మొదటి రోజే 150 కోట్ల వరకు కలెక్షన్స్ అందుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ చిత్ర యూనిట్ స్ట్రాంగ్ గా చేస్తోంది. సెప్టెంబర్ 22న ప్రీరిలీజ్ ఈవెంట్ అనుకున్నారు. అయితే క్రౌడ్ ఎక్కువ రావడంతో నోవోటెల్ లో జరగాల్సిన ప్రీరిలీజ్ ఈవెంట్ క్యాన్సిల్ అయ్యింది.ఇదిలా ఉంటే 'దేవర' మూవీ టికెట్ ధరలు పెంచుకోవడానికి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఇప్పటికే పర్మిషన్ ఇచ్చాయి. అలాగే ఐదు షోలకి కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దీంతో మొదటి 10 రోజులు తెలుగు రాష్ట్రాలలో 'దేవర' మూవీ భారీ కలెక్షన్స్ కొల్లగొట్టడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే తెలంగాణాలో 'దేవర' మూవీ స్పెషల్ బెన్ ఫిట్ షోలు వేయడానికి మేకర్స్ సిద్ధం అవుతున్నారు. వీటికోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.అర్ధరాత్రి 1 గంటకి లేదంటే 4 గంటలకి ఫ్యాన్స్ కోసం ప్రత్యేకంగా ఈ బెన్ ఫిట్ షోలు వేయాలని అనుకుంటున్నారంట. వీటిని చారిటీ షోలుగా ప్రకటించి ప్రత్యేకంగా ఫ్యాన్స్ కోసం మాత్రమే వేస్తారు. గతంలో ఇలాంటి బెన్ ఫిట్ షోలు ఎక్కువ వేసేవారు. తరువాత కాలంలో తగ్గిపోయాయి. మరల దేవర బెన్ ఫిట్ షో కోసం మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో 6 థియేటర్స్ లో ఈ షోలు వేయడానికి పర్మిషన్స్ లభించినట్లు టాక్ వినిపిస్తోంది.మేగ్జిమమ్ సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లోనే ఈ బెన్ ఫిట్ షోలు వేయనున్నారు. మల్టీ ప్లెక్స్ లలో అయితే టికెట్ ధరలో సగం థియేటర్స్ వారికి వెళ్లిపోతాయి. అందుకే సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లోనే 'దేవర' బెన్ ఫిట్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ బెన్ ఫిట్ షోల టికెట్ ధరలు బయట 3 వేల నుంచి 3,500 వందల మధ్యలో పలుకుతున్నాయని టాక్ నడుస్తోంది. ఇంకా ఎక్కువ ధరకి కూడా అమ్ముడయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. బుధవారం ఈ బెన్ ఫిట్ షోల గురించి అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అలాగే బెన్ ఫిట్ షోలు వేసే థియేటర్స్ లిస్ట్ కూడా అదే రోజు ఎనౌన్స్ చేయొచ్చని అంటున్నారు. అలాగే బెన్ ఫిట్ షోల టైమింగ్ పైన కూడా మేకర్స్ ఇంకా ఫైనల్ డెసిషన్ తీసుకోలేదని టాక్ నడుస్తోంది.

# సూపర్‌స్టార్ బలవంతంగా కౌగిలించుకున్నాడు.. షామా ఆరోపణ!



షామా సికిందర్ .. పరిచయం అవసరం లేదు. టెలివిజన్ షో %-%యే మేరీ లైఫ్ హై%-%తో పాపులరైంది. సోషల్ మీడియాల్లో ఈ అమ్మడికి భారీ ఫాలోవర్స్ ఉన్నారు. ఈ భామ తాజాగా తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ గురించి ఓపెనైంది. ఒక ప్రకటన షూట్ సమయంలో తనకు ఎదురైన ఒక అసౌకర్య సంఘటన గురించి బాలీవుడ్ బబుల్ తో మాట్లాడారు. సీన్ బెటర్ మెంట్ కోసం అతడు తనతో ఎలా అనుచితంగా ప్రవర్తించాడో తెలిపారు. అతడు నన్ను కౌగిలించుకోవడానికి ప్రయత్నించినప్పుడు నాకు అసౌకర్యంగా అనిపించింది! తప్పుడు పద్ధతిలో కౌగిలించుకున్నారా? అని అడిగినప్పుడు షామా ఇలా చెప్పింది. నన్ను కౌగిలించుకోవడం మొదట్లో షూట్‌లో భాగం కాదు. కానీ అతడు కొన్ని కారణాల వల్ల నన్ను కౌగిలించుకోవాలని అనుకున్నాడు. మీకు తెలుసా? ఎదుటివారిలో ఉన్న వైబ్‌ని అర్థం చేసుకున్నారు కాబట్టి అతడు నాతో షూటింగ్ చేస్తున్నప్పుడు సీన్ ని ఇంప్రూవైజ్ చేశాడు. అతడు తన భార్య నగలు నాకు వేస్తానని చెప్పాడు. అప్పుడు నేను అవసరం లేదని తిప్పికొట్టాను. అతడు నన్ను కౌగిలించుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఆ రకమైన స్పర్శతో నేను అసౌకర్యంగా ఉన్నాను. నేను ఇంతకు ముందు ఎప్పుడూ అలాంటిది అనుభవించలేదు! అని తెలిపింది. ఇది నాకు చాలా షాకింగ్ వింతగా అనిపించింది. నేను చాలా మంది వ్యక్తులతో పని చేసాను. నాకు చాలా మంది ఫ్రెండ్స్ ఉన్నారు. వారు నన్ను ఎప్పుడూ అలా భావించలేదు. ఇది నాకు చాలా షాకింగ్ గా వింతగా ఉంది. ఆ వ్యక్తి సూపర్‌స్టార్. అతడు అలాంటి స్టంట్ ఎందుకు చేయవలసి వస్తుంది? ఇది నా జీవితంలో చాలా షాకింగ్ సంఘటన. నేను ఆ వ్యక్తిని మొదటిసారి కలిశాను. అతడికి ఒక వైఖరి ఉంది.. అతడి ఆలోచన సాధారణమైనదిగా అనిపించలేదు. నేను పెద్ద స్టార్‌ని అయినా నా జీవితంలో అతనితో కలిసి పనిచేయను! అని అన్నారు. తనకు అవకాశాలు ఎలా తప్పిపోయాయో కూడా తెలిపింది.

# ఆస్టార్ హీరోలు... స్టార్ భామలు అంతా ఒక్కటే గ్యాంగ్!



పుర్రికో బుద్ది ...జిహ్వాకో రుచి అన్నట్లు! సెలబ్రిటీల ఆహార నియమాలు కొందరు ఎంతో కఠినంగా పాటిస్తుటారు. చాలా పరిమితంగానే ఆహారం తీసుకుంటారు. అందులోనూ ప్రత్యేకంగా వెజిటేరియన్స్ ఎక్కువగా ఉంటారు. అలా సౌత్ నుంచి ప్యూర్ వెజ్ టేరియన్స్ ఎవరు? అంటే కొందరున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ఒకప్పుడు ముక్క లేనిదే ముద్ద గిగేది కాదు. అందులోనూ ఆయన నటుడు కాక ముందు రోజు రెండు పూటలు ముక్క భోజనం చేసేవారు . నటుడైన తర్వాత చాలా కాలం పాటు అది కొనసాగింది. కానీ కాలక్రమంలో ఆయనలో ఆధ్యాత్మిక పరివర్తన ఎన్నో మార్పులు తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే నాన్ వెజ్ మానేసి ప్యూర్ వెజిటేరియన్ గా మారియారు. కొనేళ్లగా రజనీ కేవలం శాఖాహారం మాత్రమే తీసుకుంటున్నారు. ఇక ధనుష్ చిన్నప్పటి నుంచి వెజిటే రియన్. ఇటీవలే హైదరాబాద్ వచ్చిన సమయంలో ధమ్ బిర్యానీ రుచి గురించ అడిగితే నేను కక్కాముక్క గాడ్నికాదు..ప్యూర్ వెజ్ అంటూ డిజప్పాయింట్ చేసారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in